ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం

వ్యవసాయ వాతావరణ పరిశోధన కేంద్రం

వ్యవసాయ పరిశోధన సంస్థ, రాజేంద్రనగర్, హైదరాబాద్.


**బులెటిన్ నెం. XXXIII/58/2022**

# రాష్ట్ర రైతాంగానికి

# వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు

**తేది: 23.07.2022 (శనివారం) నుండి 27.07.2022 (బుధవారం) వరకు**


గ్రామీణ కృషి మౌసమ్ సేవ పథకం (GKMS Project)

భారత వాతావరణ శాఖ, న్యూఢిల్లీ.

### గత మూడు రోజుల వాతావరణం:

రాష్ట్రంలో నైరుతి ఋతుపవనాలు చురుకుగా కదులుతున్నాయి.

గడిచిన మూడు రోజులలో **కొన్ని చోట్ల భారీ వర్షాలు మరియు** రాష్ట్రంలో చాలా చోట్ల **తేలికపాటి నుండి ఓ మోస్తరు** వర్షాలు విస్తారంగా కురిసాయి. పగటి ఉష్ణోగ్రతలు 29-35 డిగ్రీల సెల్సియస్ మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 21-26 డిగ్రీల సెల్సియస్ గా నమోదయ్యాయి.

### రాబోవు ఐదు రోజుల వాతావరణం:

హైదరాబాద్ వాతావరణ కేంద్రం వారు అందించిన సమాచారం ప్రకారం రాబోవు ఐదు రోజులలో రాష్ట్రంలో కొన్ని చోట్ల **తేలికపాటి నుండి** ఓ మోస్తరు వర్షాలు కురిసే సూచనలున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు 27-34 డిగ్రీల సెల్సియస్ మధ్య మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 20-26 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదుకావచ్చు.

### హెచ్చరిక

- రాబోవు 24 గంటలలో ఆదిలాబాద్, కొమరంభీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, వరంగల్, హనుమకొండ జిల్లాలలో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే సూచనలున్నాయి.

## వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు

- **భారీ వర్షాలు కురిసిన ప్రాంతాలలో వర్షాధార పంటపొలాల్లో నుండి మురుగు నీటిని తీసివేయాలి.**
- నేలలో తగినంత తేమ ఉన్నప్పుడు వర్షాధార పంటలైన ప్రత్తి, మొక్కజొన్న, సోయాచిక్కుడు, కంది మొదలైన పంటలలో గొర్రు లేదా గుంటకతో అంతరకృషి చేసి నేలను గుళ్ళపరిచి మరియు కలుపును నివారించవలెను.

### వరి

- నాట్లు వేసిన పొలాలు **మునిగి మొక్కల సంఖ్య దెబ్బతిన్నట్లు అయితే ఆ పొలాలను దమ్ము చేసుకొని స్వల్పకాలిక రకాలతో నేరుగా విత్తుకోవాలి.**
- ఇప్పటివరకు నార్లు పోయని రైతాంగం, వర్షాలను సద్వినియోగము చేసుకొని పొలాలను దమ్ము చేసి వరి పంటను నేరుగా విత్తే పద్ధతిలో విత్తుకోవడము వలన సమయము మరియు పెట్టుబడి ఆదా చేసుకోవచ్చు.
- నాట్లు వేసిన రైతాంగం కలుపు నివారించేందుకు నాట్లు వేసిన 7 రోజుల వరకు 800 మి.లీ. పెనాక్సులమ్ 0.97% + **బ్యూటాక్లోర్ 38.8% మందును వేసుకోవచ్చును.**
- నారుపీకడానికి వారం రోజుల ముందు రెండు గుంటల (200 చ.మీ.) నారుమడికి 800 గ్రా. కార్బోఫ్యూరాన్ 3G **గుళికలను వేసుకోవాలి.**

### మొక్కజొన్న

- మొక్కజొన్న **పంట లేత దశలో తేమకు చాలా సున్నితం మరియు అధిక నీటినిలువను తట్టుకోలేదు కావున పొలం నుండి మురుగు నీటిని వీలైనంత త్వరగా తీసివేయాలి.**

- ఈ సమయంలో అధిక తేమ వలన భాస్వరం లోపం ఏర్పడి మొక్కలన్ని ఊదారంగులోకి మారే అవకాశం ఉంటుంది. కావున వర్షాలు నిలిచిన తర్వాత 5 గ్రా. 19-19-19 లేదా 20 గ్రా డిఎపి మందును లీటరు నీటికి కలిపి మొక్కలపై పిచికారి చేయాలి.
- తక్కువ కాల పరిమితి గల మొక్కజొన్న రకాలను జులై 31 వరకు నాట్లువేసుకోవాలి.
- మొక్కజొన్నలో కత్తెర పురుగు నివారణకు కిలో విత్తనానికి 6.0 మి.లీ. సాయంట్రానిలిప్రోల్ + థయోమిథాగ్జామ్ తో విత్తన శుద్ధి చేసుకున్నట్లయితే తొలిదశలో మొక్కలను కత్తెర పురుగు బారినుండి కాపాడుకోవచ్చును.
- **వర్షాలు పూర్తిగా తగ్గిన తర్వాత పైపాటుగా ఎకరాకు 20 కిలోల యూరియా మరియు 15 కిలోల పోటాష్ ను వేసుకోవాలి.**

## ప్రత్తి

- ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు తగ్గిన తరువాత ఎకరాకు 25 కిలోల యూరియా మరియు 20కిలోల మ్యూరేట్ ఆఫ్ పోటాష్ రసాయనిక ఎరువులను పైపాటుగా 20 రోజుల వయసున్న పంటకు మొక్కల మొదళ్ళలో 7-10 సెం. మీ దూరంలో పాదులుతీసి రసాయనిక ఎరువులను వేసి మట్టితో కప్పవలెను.
- పంట త్వరగా కోలుకోవడానికి పాలిఫీడ్ (19:19:19) **లేదా మల్టీ-కే (13-0-45) లేదా 10 గ్రా. యూరియా లీటరు నీటికి కలిపి వారం రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయాలి.**
- **పంట విత్తిన 20-25 రోజులలో వచ్చే గడ్డి జాతి మరియు వెడల్పాకు కలుపు మొక్కలను నివారించడానికి 2 మి.లీ. క్విజలోఫాప్ ఇథైల్ + 1.25 మి.లీ. పైరిథాయోబ్యాక్ సోడియం కలుపు మందులను లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.**
- నేల ద్వారా వ్యాప్తి చెందే తెగుళ్ళను నివారించుటకు 3 గ్రా. కాపర్-ఆక్సి-క్లోరైడ్ లేదా 2 గ్రా. కార్బెండజిమ్ + మ్యాంకోజెబ్ శిలీంధ్రనాశక మందును లీటరు నీటికి కలిపి నేల బాగా తడిచేటట్లు వారం వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలి.
- చీడపీడల ఉధృతి పెరగకుండా 2.5 గ్రా. కార్బెండజిమ్ + మ్యాంకోజేబ్ లేదా 1 గ్రా. కార్బండజిమ్ మరియు 5 మి.లీ వేపనూనె లేదా 2 మి.లీ ఫిప్రోనిల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

## సోయాచిక్కుడు

- ప్రస్తుతం కురుస్తున్న అధిక వర్షాల వలన 25 రోజుల పంటలో అంతరకృషి చేయడం వీలుకాని చోట 250 మి.లీ. ఇమాజితాపిర్ 10% SL లేదా 40గ్రా. ఇమాజితాపిర్ + ఇమాజమాక్స్ కలుపు మందును 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేసి గడ్డి మరియు వెడల్పాకు కలుపు జాతి మొక్కలను నివారించ వలెను.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు పంటలో వేరుకుళ్ళు తెగులు ఆశించుటకు అనుకూలం. తెగులు గమనించినచో, నివారణకు 3 గ్రా. కాపర్-ఆక్సి-క్లోరైడ్ మందును లీటరు నీటికి కలిపి నేల బాగా తడిచేటట్లు పిచికారి చేయాలి.
- **సోయాచిక్కుడు పంటలో కాండం కుళ్ళు తెగులు గమనించినట్లయితే 2.5 గ్రా కార్బండాజిమ్ + మ్యాంకోజేబ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.**

**కంది**

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు పంటలో ఫైటాప్తొర ఎండుతెగులు ఆశించుటకు అనుకూలం. తెగులు గమనించినచో, నివారణకు 2 గ్రా. మెటలాక్సిల్ మందును లీటరు నీటికి కలిపి నేల బాగా తడిచేటట్లు పిచికారి చేయాలి.

**చెరుకు**

- వర్షాలు ఆగిన తరువాత ఎకరాకు 50 కిలోల పొటాష్ మరియు 50 కిలోల యూరియా మొక్కల మొదళ్ళ దగ్గరగా గుంటలు చేసి కప్పివేయాలి. ఒకవేళ పొలం నుండి నీరు తీయలేని పరిస్థితులలో 2.5 గ్రా. **యూరియా మరియు 2.5 గ్రా. పోటాష్ ఎరువులను లీటరు నీటికి కలిపి 10 రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలి.**

**కూరగాయలు**

- టమాట, వంగ, మిరప మరియు బంతి పంటల నారుమళ్ళలో నారు కుళ్ళు తెగులు గమనించినట్లయితే, నివారణకు 3 గ్రా. కాపర్-ఆక్సి-క్లోరైడ్ మందును లీటరు నీటికి కలిపి నేల పూర్తిగా తడిచేటట్లు పిచికారి చేయాలి.

**పశుపోషణ**

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు కోళ్ళలో కొక్కెర తెగులు సోకుటకు అనుకూలం వీటి నివారణకు, టీకాలు వేయించాలి.
    - గొర్రెలలో చిటుకు మరియు PPR
    - ఆవులు మరియు గేదేలలో గొంతువాపు వ్యాధి సోకుటకు అనుకూలం వీటి నివారణకు, టీకాలు వేయించాలి.
    - గొర్రెలలో నట్టల నివారణకు డీవార్మింగ్ చేయవలెను.

సీనియర్ శాస్త్రవేత్త (అగ్రానమి)& అధిపతి

---

ప్రకటన: సీనియర్ శాస్త్రవేత్త, వ్యవసాయ వాతావరణ పరిశోధన కేంద్రం, వ్యవసాయ పరిశోధన సంస్థ, రాజేంద్రనగర్
ఫోన్. నెం. 9989625231

# PROFESSOR JAYASHANKAR TELANGANA STATE AGRICULTURAL UNIVERSITY

**Agro Climate Research Centre (ACRC),**
**Agricultural Research Institute, Rajendranagar, Hyderabad-30.**

**Bulletin No. XXXIII/58/2022**

# WEATHER BASED AGROMET ADVISORIES FOR TELANGANA STATE

**FROM DATE: 23.07.2022 (Saturday) TO 27.07.2022 (Wednesday)**

**Grameen Krishi Mausam Seva (GKMS Project)**

**INDIA METEOROLOGICAL DEPARTMENT, NEW DELHI.**

## Weather details of past 3 days:

Southwest monsoon has been vigorous over Telangana.

During the last three days heavy rain occurred at few places and light to moderate rainfall occurred at many places over different parts of the State. The maximum and minimum temperatures ranged between 29-35$^0$C and 21-26$^0$C respectively.

## Forecasted weather for the next 5 days:

As per the forecast received from Meteorological Centre, Hyderabad, light to moderate rains very likely to occur at few places over different parts of the State during next five days. The maximum and minimum temperatures are likely to range between 27-24$^0$C and 20-26$^0$C respectively.

## Warning

- Heavy rain very likely to occur at isolated places in Adilabad, Komaram Bheem Asifabad, Mancherial, Nirmal, Nizamabad, Jagtiyal, Rajanna Sirsilla, Karimnagar, Peddapalli, Jayashankar Bhupalpally, Mulugu, Warangal (Rural),Warangal (Urban) districts of Telangana.

## Weather based Agromet Advisories

- **Drain out excess water from the fields of rainfed crops wherever heavy rainfall received.**
- At optimum soil moisture conditions do the intercultural operations with Gorru / Guntaka to aerate the soil and to control weeds in Cotton, Maize, Soybean, Redgram and Other rainfed crops.

### Rice

- If rice transplanted seedlings washed away from the field due to heavy rains, sow the paddy crop with short duration varieties under wet direct sown rice method.
- Those farmers who have not raised the paddy nursery so far advised to sow the paddy crop under direct sown method which saves the time and money.
- In transplanted rice if herbicides are not applied, advise to apply the Penaxulam 0.97% + Butachlor 38.8% @ 800 ml per acre up to seven days after transplanting.
- Apply Carbofuran 3 G @ 800 g /200sq.m. (2 Guntas) to rice nurseries one week before pulling nursery.

### Maize

- Maize crop is highly sensitive to waterlogged conditions during seedling stage. Hence, drain out excess water from the field as early as possible.
- Due to heavy rains, Phosphorus deficiency may occur in Maize crop. After cessation of rains spray 19-19-19 @ 5 g or DAP @ 20g per liter of water.
- Short duration maize hybrids may be sown up to 31st July.
- To control Fall Army Worm in maize, seed may be treated with Cyantraniliprole + Thiamethoxam @ 6 ml per kg seed.
- After cessation of rains, apply 20 kg Urea and 15 kg Muriate of Potash per acre as booster dose in maize crop.

## Cotton

- After cessation of rains, apply 25 kg urea and 20 kg Muriate of Potash per acre as 1st top dressing at 20 days after sowing of Cotton crop by pocketing method at 07-10 cm away from the plants.
- If soil application of fertilizers is not possible, Take up a foliar spray of Polyfeed (19:19:19) or Multi-K (13-0-45) or Urea @10g/lit of water twice at weekly intervals for the fast recovery of the cotton crop.
- Control both grassy and broad leaved weeds by spraying Quizalo-Fop-Ethyl @ 2ml + Pyrithiobac Sodium @ 1.25 ml per liter of water in 20-25 DAS in cotton.
- Spray and also drench with Copper-Oxy-Chloride @ 3g/l or Carbendazim + Mancozeb @ 2g/l to prevent the spread of soil borne diseases (Wilt) twice in 5-7 days interval.
- Take up prophylactic spray of Carbendazim + Mancozeb @ 2.5 g or Carbendazim @ 1g and Neem Oil @ 5 ml or Fipronil 2ml/lit of water on cotton crop to avoid flare-up of pest and disease problems.

## Soybean

- Wherever Intercultivation is not possible in 25 days old Soybean crop due to recent heavy rains, spray Imazethapyr 10% SL @ 250 ml or Imazethapyr + Imazamox @ 40 g or Fluazifop-P-Butyl @ 400 ml or Sodium Acifluorfen + Clodinafop Propargyl @ 400 ml in 200 liters of water per acre to control Grasses and Broad Leaved weeds.
- Prevailing weather conditions are favorable for incidence of Charcoal rot disease in Soybean crop. If observed, to control soil drench with Copper-Oxy-Chloride @3 g per litre of water.
- If stem rot is noticed in soybean, spray Carbendazim + Mancozeb @ 2.5 g per liter of water.

## Redgram

- Prevailing weather conditions are favorable for incidence of Phytophthora stem blight disease in Redgram. If observed, to control soil drench with Metalaxyl @ 2 g per litre of water.

## Sugarcane

- After cessation of rains, apply 50 kg Urea and 50 kg Muriate of Potash per acre as top dressing in Sugarcane by pocketing method. If fertilizer application is not possible, spray Urea @ 2.5 g and MOP @ 2.5g per liter of water twice at 10 days interval.

## Vegetables

- If incidence of Damping off is noticed in Tomato, Brinjal, Chilli and Marigold nurseries, drench nursery bed with Copper-Oxy-Chloride @ 3 g per liter of water.

## Livestock

- Prevailing weather conditions are congenial for the occurrence of
  - Ranikhet disease in poultry, ET and PPR in Sheep
  - Hemorrhagic Septicemia, Foot and mouth disease in cattle and Buffaloes. To prevent the diseases, vaccinate the animals
  - Deworming in Sheep

**Senior Scientist (Agro) & Head**
**Agro Climate Research Centre (ACRC),**
**PJTSAU, Rajendranagar, Hyd-30.**